లేచునరికి మాణవకులివి, పూరా మానవశరీర కిశోరాలు!
కాళ్ళు ! చేతులు ! మొగాలు ! బోరలు ! ప్రేమ ! పేగు ! హేతు
వెఱుగని పెనకువ ! వానకాళ్ళు !

.... .... .... .... ....

# డోలర్ పాట్రోనేజి

She : "The Britisher's is the best race"

He : "What of the American ?"

She : "On May Flower the Britisher sailed to America with Adam and Eve in his sleeve; the American is none but the Britisher"

నీవు ఎప్పుడూ వినలేదూ ? నీవు చరిత్ర ఎన్నడూ చదవలేదు ?

పై ఇంగ్లీషు ఇంగ్లీషుగాను తెనుగు తెనుగ్గాను చదువుతూ అర్థం గావించుకొనే ఇంగ్లీషు తెనుగు మిళాన్ ఆంధ్రపాఠకులు కొందరైనా ఉండకపోరు. షి, హి, లు ఎవరో తెలియకపోరు ఇద్దరూ ఏంగ్లోఇండియన్ జాతికి చెందినవారు. భారతీయులు. ఎలప్రాయులు. ఎక్కణ్ణుంచి వాళ్ళకు తమ శరీరచ్ఛాయ వచ్చిందీ ఎఱుగనివారు. అందుచేత వొకరి వొంటిచాయ నొకరు చూచు కొంటూ, అదో సమస్యగా తలపోసికొంటూ, మెయిల్‌గాడీ వచ్చేదాకా వెయిటింగు రూము వసారాలోని బల్లమీద కూర్చుని యున్నారు. వాళ్ళకెదూరుగానే వొక అమెరికన్ సోల్జర్ చొక్కా లేక, టోపీలేక, బూట్సు మాత్రంగా, నిక్కర్ మాత్రంగా, విల బడి వంగి, ఒక గుడ్డువాగనలో ఇనపముక్కలు, బరువివి, ఎగరేస్తు, విసరుతూ పేరుస్తూయున్నాడు. ఎండ తీవ్రంగావుంది.

అతని వొంటిని; చెమ్మట బొట్లల్లో ఐనుమురాయఁది మిణుగురులు ప్రతిఫలమూనాయి యన్నా యతిశయోక్తికాదు.

"అమెరికన్ కష్టపడతాడు. బ్రిటిషర్ అలా కష్టపడ లేదు. వీని జాతినుండి వానిజాతి బయలుదేఱడమేమిటి? అమెరికా వొక దేశము. ఆ దేశములో పుట్టినవాళ్ళందఱు అమెరికనులు, బలశాలులు, ఐశ్వర్యవంతులు, ఐచ్ఛికజీవులు. నీవెప్పుడూ భూగోళం చదవలేదూ?" అన్నాడు హి. షి "వాని చెమటచూచా కష్టపాటంటున్నావు! నీకూ పోస్తూవుంది" అంటూ ఒక తెల్లటి జేబురుమాలు హియొక్క పంట్లంజేబులోంచి, తొంగి చూస్తూవున్న దాన్ని, పాముతో కట్టుకుపైకి లాగినట్లు లాగి, షి వాని గండభాగం తుడిచింది. వానితలమీది హేట్‌తీసి తన వొళ్లో వుంచుకొని వానిక్రాప్ తిన్నపరిచింది.

"అమెరికన్ చెమటముందు మన ఆంగ్లోఇండియన్ చెమట ఏపాటిది? వానిది డోలర్ చెమట" అన్నాడు హి. ఆ సమయమునకు వొక నేటివ్ ముష్టివాడు దేకుకుంటూవచ్చి "కానీ వుంటే పడెయ్యండి బాబూ! దొరగారూ!" యని ప్రాధేయపడ్డాడు. హి "నావద్ద కానిలేదు, నీ వద్ద వుంటే పడెయ్యి" అని షితో చెప్పాడు. షి తన పర్సులోంచి ఒక అణాకానుతీసి వాని చేతిలోపడేస్తూ వానినిచూస్తూ "నీ కాకాళ్లు ఎందుకుపోయినాయి?" యని అడిగింది. "క్రిందటి యుద్ధంలో తెగిపోయినాయి తల్లీ!" అన్నాడు. "అప్పట్లో అమెరికెన్లు లేరు. మీరూ మేమూకలిసి జర్మన్ కెయిజర్ను జయించాం!" అన్నాడు కూడాను ఆ అడుక్కునేవాడు.

హి అడిగాడు ఆ బిచ్చగాణ్ణి "అయితే నీవు అమెరికన్ ఎవరో బ్రిటిష్ ఎవరో చెప్పగలవు?" ముష్టివాడు "చెప్పలేకేం.

తమరు బ్రిటిషర్లు. ఈ గులాపోడికి అణాపడేశారు. అరుగో ఆ ఇనుపముక్కలు పేర్చే ఆయన అమెరికన్. ఆయన డోలర్ డోలరేనా ఆకలిదొక్కచూస్తు గిరాటేస్తాడు!" అన్నాడు.
షి "అదికాదురా అబ్బీ! చాయనుబట్టి చెప్పగలవురా?"— ముష్టివాడు "చాయనుబట్టి చెప్పడమంటూవస్తే నేనే బ్రిటిషర్ని నేనే అమెరికన్ని. నేనెవర్ని యని అనుకుంటూవున్నారు? ఎండపడ్డ కండ అలా నల్లగా కనిపిస్తుంది కాని లోపలినెత్తురు అందరిదీ వొక్కటే. అమెరికన్ది వొక్కటే. బ్రిటిషరుదీ వొక్కటే. చైనావోడిదీ వొక్కటే. సోవియట్వానిదీ వొక్కటే. చాయ! చాయ!" అంటూ ఆమె కపోలద్వయ కాంతిపుంజాన్ని కడిగికడిగి చూచినట్టు చూచాడు.

షి ఏమంటుం దిబెగ్గర్ని? వాడు తనలో ఏంచూస్తే ఆమెకేమిటి? వాడు బెగ్గర్! హి "వాడో బెగ్గర్" అన్నాడు.
షి "కనపడుతూనే వున్నాడు బెగ్గరుగా! కాని బెగ్గరుకు ఆ చూపేమిటి నాకేసి?" అంది. అంతలో బెగ్గర్ వెనకాలకు ఒక డోలర్ వచ్చిపడింది. ముగ్గురూ ఆ డోలర్కేసి ఒకేరకపు ప్రాధేయపు దృక్కులు చూచారు. డోలర్ నేటివ్ బెగ్గర్ చేతిలోకి వెళ్ళింది. ఏంగ్లో ఇండియన్ జంట బల్లమీదనుంచి మెల్లగా జారుతూ—

హి : ఆవెధవకు అణా నీవు ఇవ్వవలసిన పనిలేదు?

షి : నాకేంతెలుసు వాని వెనుపీతాని అమెరికన్ డోలర్ వున్నదని. ఇంతకూ ఆ డోలర్ మనమీదకని విసర లేదు కదా ఆ అమెరికన్?

హి : కావచ్చు! కావచ్చు! మధ్య నేటివ్ బెగ్గర్ అడ్డురావచ్చు!

షి : వానిచాయ అడ్డువచ్చి యుండవచ్చు.

హి : వానిది అమెరికన్ చాయా ?

షి : కాదు. బ్రిటిషర్ చాయా ?

హి : కాదు.

మఱి ఆ యువతీ యువకులు వెనుదిరిగి చూచేలో ఆ కాళ్లులేని బెగ్గర్ వాళ్లులేనివానిలా మాయమైపోయినాడు !

.... .... .... .... ....

## వైతరణిలో బంగారు ఇసుక

మర్త్యుల్లో మార్కండేయస్వామి ఏలా లొంగలేదో యముడికి, అలా లొంగలేదు ఆ దంపతులు ఇద్దరూ పురపాలక సంఘం వారికి. ఎక్కడెక్కడున్న పూరిగుడిసెల్ని, పుట్టకొక్కుల్ని ఎక్కడీసి కనుక్కొని ఊడలాగి, పట్నంలో మరి ఛండాలము లేకుండా చేయాలని ఆ పురపాలక సంఘంవారి సంకల్పము. అయితే ప్రజలలో వుత్పన్నమయ్యే దురాక్రమణ బుద్ధి నెవరు మాన్పగలరు ? అంతేకాకుండా ఇంద్రధనస్సును మోసేవి, "శలీంద్రామ్" పుట్టగొడుగులేనట ! మఱి చెప్పన్న ఓర్పు పూరిగుడిసెల్లో పుట్టి పెరిగే వాళ్ళదని ప్రతీతి ! అలాంటప్పుడు ఆ రెంటినీ ఊడపీకడం బ్రహ్మతరంగాదు. ఒకటి పేడనుబట్టి ఎదిగినా, మఱొకటి పెంటకుప్పను బలిసినా ! ఇక్కడ గుడిసె పీకేస్తే మఱొకచోట కనిపించుతారు ఆ దంపతులు ఖాళీగావున్న చోటు ఆక్రమించుకుంటూ !